మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :43 | సోమవారం , 13 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేటిమాట

" "జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు"

-భగత్ సింగ్



# నాకే ఎదురు చెప్తుతావా ?

## కీలక అధికారికి సీఎం సోదరుడి దమ్కీ



- తెలంగాణ ఇంజనీర్లు షాక్
- రాయలసీమ ఇంజనీర్ భాస్కర్ రెడ్డికి మున్సిపల్ శాఖలో కీలక పోస్టింగ్ వెనుక కొండల్ రెడ్డి?
- ఎస్ఈపై అనేక ఆరోపణలు.. వరించిన కీలక అధికారి
- కొండన్నకే ఎదురు చెప్తవా.. నీ పోస్టు ఊడుద్ది.. ఊగిపోయిన కొండల్ రెడ్డి
- భాస్కర్ రెడ్డికి మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో ఏకంగా ఐదు పోస్టులు
- సీఎం స్వయంగా చూస్తున్న మున్సిపల్ శాఖలో సీఎం తమ్ముడి హవా
- పరిపాలనలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు మితిమీరిన జోక్యం

(మన క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)

జీహెచ్ఎంసీలో స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్ఎన్డీపీ) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా పని చేసే ఎస్. భాస్కర్ రెడ్డి.. జీహెచ్ఎంసీలోనే మెయింటనెన్స్, హౌసింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు చీఫ్ ఇంజనీర్గా అదనపు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. జీహెచ్ఎంసీలో ప్రాజెక్ట్స్ సీఈతో పాటు పబ్లిక్ హెల్త్ ఈఎన్సీగా పని చేసే దేవానంద్ డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. దేవానంద్ రిటైర్ అయిన వెంటనే ఆయన అప్పటి వరకు పర్యవేక్షించిన ప్రాజెక్ట్స్ సీఈ పోస్టు దక్కించుకున్న భాస్కర్ రెడ్డి ఆ తర్వాత అత్యంత కీలకమైన పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ పోస్టుపై కన్నేశారు. సీఎం అన్న ఆశీస్సులతో ఈఎన్సీ పోస్టును దక్కించుకునేందుకు పావులు కదిపారు. భాస్కర్ రెడ్డికి ఆ పోస్టు ఇవ్వడానికి సీనియర్ అధికారి ఒకరు ససేమిరా అన్నారు. జీహెచ్ఎంసీలోనే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న భాస్కర్ రెడ్డికి ఈఎన్సీ పోస్ట్ ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. దీంతో సీఎం సోదరుడి దగ్గరికి వెళ్లి తనకు పోస్టింగ్ ఇవ్వడం లేదని చెప్పుకున్నాడు. దీంతో ఆగ్రహించిన సీఎం సోదరుడు సదరు అధికారికి ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నారు. తనకు ఎదురు చెప్పే ప్రయత్నం చేయొద్దని దమ్కీ ఇచ్చారు. భాస్కర్ రెడ్డి తన మనిషి అని.. ఈఎన్సీగా నియమిస్తూ జీవో ఇచ్చేయమని హుకుం జారీ చేశారు.

2 లో



## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు

# కాళేశ్వరం ఇసుక కాసుల పంట

- అన్నారం బ్యారేజీ నుంచి వందలాది లారీల్లో ఇసుక తరలింపు
- అనుమతులు లేకుండానే బ్యారేజీ సమీపం నుంచి భారీ హిటాచీ మిషన్లతో ఇసుక తవ్వి తీస్తున్నారు
- ఇసుక తవ్వడంలో నిబంధనలకు పాతర
- అన్నారం బ్యారేజీ ఫౌండేషన్ దెబ్బతినే ప్రమాదం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే ఈ ఇసుక దందాకు మాస్టర్ మైండ్
- మేడిగడ్డ బ్యారేజీలో పేరుకుపోయిన ఇసుకను తొలగించడానికి మాత్రమే టీజీఎండీసీ టెండర్ల ప్రక్రియ
- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద నుంచి ఇసుక తీసేందుకు టెండర్లు ఆహ్వానించలేదు
- అన్నారం బ్యారేజీ అప్ స్ట్రీమ్ (ఎగువ), డౌన్ స్ట్రీమ్ (దిగువ) నుంచి ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు
- లారీల కోసం అన్నారం బ్యారేజీలో, బ్యారేజీ దిగువన ఏకంగా రోడ్డు నిర్మాణం
- రివర్ బెడ్ లోని ఇసుకను తోడేస్తుండటంతో పడిపోయిన భూగర్భ జలాలు
- ఇసుకను తరలించి సొమ్ము చేసుకోవాలనే.. కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారు
- కాళేశ్వరంను విఫల ప్రాజెక్టుగా చూపెట్టే ప్రయత్నం
- ఇసుక తరలింపును కట్టడి చేయకుంటే మూడు బ్యారేజీలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన

(శ్రీధర్ యాలాల – రాజకీయ విశ్లేషకులు)

2 లో



3లో

తెలంగాణలోకి కొత్త మద్యం బ్రాండ్లు!



3లో

సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ - ఎమ్మెల్సీ కవిత

# బొక్కబోర్లా పడ్డ రేవంత్ సర్కార్




2 లో

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో సెల్ఫ్ గోల్
- బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్స్ రూ.41 కోట్ల విరాళాలు వచ్చాయని చెప్తూ సీఎంవో నుంచి, కాంగ్రెస్ పార్టీ నుంచి లీకులు
- మెయిన్ స్ట్రీమ్ మీడియాలో బ్రేకింగ్ లతో హడావిడి
- రాజకీయ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో పారిశ్రామికవేత్తలు, సంస్థలు విరాళాలు ఇవ్వడం రహస్యమేమి కాదు
- పబ్లిక్ డొమైన్ లో ఉన్న వివరాలను సీఎంవో నుంచి మీడియా లీక్ రూపంలో ఇచ్చి హడావిడి
- అదేదో రహస్యాన్ని తాము బయట పెట్టామని కాసేపు కలరింగ్
- కాంగ్రెస్ పార్టీకి 340 సంస్థల నుంచి 1,351 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్
- కాంగ్రెస్ కు ఎలక్టోరల్ బాండ్స్ వచ్చాయి కాబట్టి మల్లికార్జున ఖర్గేను, రాహుల్ గాంధీని విచారిస్తారా?
- ఏదో ఒకరకంగా బురద జల్లాలనే ప్రయత్నం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లీకులు ఇచ్చి.. బొక్కబోర్లా పడింది

(మమత రెడ్డి – జర్నలిస్ట్)

# ఒరేయ్ ఏ పార్టీరా నీది

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో పాడి కౌశికెరెడ్డి



2 లో

**కరీంనగర్, 12 జనవరి ( క్రాంతి న్యూస్ ):**

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన మంత్రుల సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాల గురించి చర్చ సాగుతుండగా.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలోనే నేతల మధ్య మాటా మాటా పెరిగి ఒకరినొకరు తోసుకున్నారు.

ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.

# రైతు భరోసా

## మార్గదర్శకాలు జారీ




3లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం- రైతు భరోసా అమలు దిశగా కీలక నిర్ణయాన్ని తీసుకుంది. సంక్రాంతి పండగను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అన్నదాతలందరికీ శుభవార్త వినిపించింది. రైతు భరోసా అమలుకు సంబంధించిన విధి విధానాలు, మార్గదర్శకాలను విడుదల చేసింది. దీనికి అనుగుణంగా తాజాగా మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. దీనికి సంబంధించిన జీవో తెలుగులో విడుదల కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు ఈ జీవోను విడుదల చేశారు.

## రైతుభరోసాలో కోతలతో రైతులు నష్టపోతున్నారు : హరీశ్ రావు

రాష్ట్రంలోని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సిద్దిపేటలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను ముంచి సంబరాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.



3లో

మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు - హరీశ్‌రావు



5లో

మాజీ ఎంపీ మంద జగన్నాథం కన్నుమూత

# దళిత మంత్రికి ఘోర అవమానం



3లో

హైదరాబాద్ ,12 జనవరి ( క్రాంతి న్యూస్ ): దళిత మంత్రికి ఘోర అవమానం జరిగింది. మంత్రికి కనీసం సమాచారం ఇవ్వకుండానే ఉస్మానియా హాస్పిటల్ కొత్త భవన నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేశారు. హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ హైదరాబాద్ లోనే ఉన్నా మర్యాద కోసమైనా ఆయనను సమావేశానికి రావాలని పిలువలేదు. శనివారం తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కొత్త భవన నిర్మాణంపై రివ్యూ చేశారు. గోషామహల్ గ్రౌండ్స్ లో కొత్త బిల్డింగ్ నిర్మాణానికి ఈనెలాఖరులోగా శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలోనే దామోదర కొనసాగారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా హస్తం పార్టీ జెండా మోశారు.



5లో

## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో మొదలైన కొట్లాట

ఎన్నికల తర్వాత సీఎం పదవి కోసం డికె శివకుమార్ సిద్ధరామయ్య మధ్య గట్టి పోటీ జరిగింది. ఎట్టకేలకు హైకమాండ్ సిద్ధరామయ్య కు సీఎం కుర్చీ అప్పజెప్పింది. ఇపుడు లేటెస్ట్ గా, కర్నాటక కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఉన్న డిప్యూటీ చీఫ్ మినిస్టర్ డీకే శివకుమార్ సీఎం కుర్చీ ఎక్కబోతున్నారనే వార్తలు రాజకీయ దుమారం లేపాయి.


# 'భేషజాలు లేవు, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తాను'

## - సీఎం రేవంత్



తనకు ఎలాంటి భేషజాలు లేవని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరి సలహాలనైనా స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరంలో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక చెన్నమనేని స్వీయ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని ప్రముఖ పార్టీల నేతలు హాజరయ్యారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ లక్ష్మణ్, రచయిత అందెశ్రీ, బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

3లో



5లో

మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం..!

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

సోమవారం 13 జనవరి 2025

# నాకే ఎదురు చెపుతావా ?

## కీలక అధికారికి సీఎం సోదరుడి దమ్కీ

(మన క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)

**మొదటి పేజీ తరువాయి**

పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ).. మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని నిర్మాణాలను పర్యవేక్షించే కీలక పోస్టు. ఈ స్థానంలో ఉన్న దేవానంద్ డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ పోస్టు కోసం కొందరు తెలంగాణ ఇంజనీర్లు ఆశలు పెట్టుకున్నారు. కానీ వాళ్లెవరికీ చాన్స్ దక్కలేదు. సీఎం రేవంత్ రెడ్డి అన్న అండదండలతో రాయలసీమకు చెందిన భాస్కర్ రెడ్డినే అనే ఎస్ఈకి ఈఎన్సీ పోస్టు దక్కింది. సదరు ఎస్ఈపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. ఆయనకు అంత కీలకమైన పోస్టింగ్ ఇవ్వడం సరికాదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలు చూసే కీలక అధికారి సీఎం అన్నకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అంతే కొండన్న (రేవంత్ రెడ్డి తమ్ముడి)కి కోపం వచ్చింది.. సదరు కీలక అధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. పట్టరాని ఆవేశంతో ఊగిపోయారు.. కొండన్నకే ఎదురు చెప్తవా.. నీ పోస్టు ఊడుద్ది అని హుకుం జారీ చేశారు. పాపం సదరు కీలకాధికారి చేసేదేం లేక భాస్కర్ రెడ్డిని పబ్లిక్ హెల్త్ ఈఎన్సీగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీవో కాపీ చేతికి అందగానే భాస్కర్ రెడ్డి ఎంఏయూడీ క్యాంపస్‌లోని పబ్లిక్ హెల్త్ ఆఫీస్ లో ఈఎన్సీగా చార్జ్ తీసుకున్నారు. సీఎం తమ్ముడి అండదండలు పుష్కలంగా ఉన్న భాస్కర్ రెడ్డికి మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో ఏకంగా ఐదు పోస్టులు ఉన్నాయి. అంటే సీఎం స్వయంగా చూస్తున్న మున్సిపల్ శాఖలో సీఎం తమ్ముడి హవా ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

జీహెచ్ఎంసీలో స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్ఎన్‌డీపీ) సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా పని చేసే ఎస్. భాస్కర్ రెడ్డి.. జీహెచ్ఎంసీలోనే మెయింటనెన్స్, హౌసింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు చీఫ్ ఇంజనీర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. జీహెచ్ఎంసీలో ప్రాజెక్ట్స్ సీఈతో పాటు పబ్లిక్ హెల్త్ ఈఎన్సీగా పని చేసే దేవానంద్ డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. దేవానంద్ రిటైర్ అయిన వెంటనే ఆయన అప్పటి వరకు పర్యవేక్షించిన ప్రాజెక్ట్స్ సీఈ పోస్టు దక్కించుకున్న భాస్కర్ రెడ్డి ఆ తర్వాత అత్యంత కీలకమైన పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ పోస్టుపై కన్నేశారు. సీఎం అన్న ఆశీస్సులతో ఈఎన్సీ పోస్టును దక్కించుకునేందుకు పావులు కదిపారు. భాస్కర్ రెడ్డికి ఆ పోస్టు ఇవ్వడానికి సీనియర్ అధికారి ఒకరు ససేమిరా అన్నారు. జీహెచ్ఎంసీలోనే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న భాస్కర్ రెడ్డికి ఈఎన్సీ పోస్ట్ ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు.

సదరు అధికారిని ప్రసన్నం చేసుకోవడానికి భాస్కర్ రెడ్డి తీవ్ర స్థాయిలోనే ప్రయత్నించారు. అయినా ఆ అధికారికి నో చెప్పినట్టుగా తెలిసింది. దీంతో సీఎం సోదరుడి దగ్గరికి వెళ్లి తనకు పోస్టింగ్ ఇవ్వడం లేదని చెప్పుకున్నాడు. దీంతో ఆగ్రహించిన సీఎం సోదరుడు సదరు అధికారికి ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నారు. తనకు ఎదురు చెప్పే ప్రయత్నం చేయొద్దని దమ్కీ ఇచ్చారు. భాస్కర్ రెడ్డి తన మనిషి అని.. ఈఎన్సీగా నియమిస్తూ జీవో ఇచ్చేయమని హుకుం జారీ చేశారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో సదరు ఉన్నతాధికారి భాస్కర్ రెడ్డికి పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు ఈ వ్యవహారం సెక్రటేరియట్ తో పాటు ఎంఏయూడీ క్యాంప్లెక్స్ లో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తెలంగాణ ఇంజనీర్లను పక్కన పెట్టి సీఎం సోదరుడు రాయలసీమ ఇంజనీర్ కు మద్దతునివ్వడం ఏమిటి.. ఆయన కోసం ఒక దళిత అధికారికి దమ్కీ ఇవ్వడం ఏమిటని అధికారులు చర్చించుకుంటున్నారు. పరిపాలనలో రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని.. దానికి పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ నియామకం మరో ఉదారహణ అని అధికారులు చెప్తున్నారు.

# ఒరేయ్ ఏ పార్టీరా నీది

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తో పాడి కౌశిక్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

### బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి..

బయటకు వచ్చిన అనంతరం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా.? అని నిలదీశారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టేనా.? అని ప్రశ్నించారు. పోలీసులతో బయటకు లాక్కొచ్చారని.. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

నిధులు అడిగితే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తెలిపారు. తన నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 18,500 కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని గుర్తుచేశారు. రెండో విడత దళితబంధు ఇవ్వాలని కోరామని చెప్పారు.

మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని కాంగ్రెస్ నేతలను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవి సంజయ్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌తో గెలవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాల గురించి చర్చ సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సంజయ్‌ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లడం గమనార్హం.

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్: 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కాళేశ్వరం ఇసుక కాసుల పంట

(శ్రీధర్ యాలాల – రాజకీయ విశ్లేషకులు)

**మొదటి పేజీ తరువాయి**



ఫార్ములా –ఈ కేసులో అక్రమాలు జరిగాయని చెప్పే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో సెల్ఫ్ గోల్ చేసుకుంది. గ్రీన్ కో, దాని సబ్సిడరీ సంస్థల నుంచి బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.41 కోట్ల విరాళాలు వచ్చాయని చెప్తూ సీఎంవో నుంచి, కాంగ్రెస్ పార్టీ నుంచి లీకులు ఇచ్చింది. ఆ వెంటనే సోషల్ మీడియాలో పోస్టర్ల రూపంలో విస్తృత ప్రచారం మొదలు పెట్టింది. మెయిన్ స్ట్రీమ్ మీడియా సైతం సీఎంవో నుంచి లీక్ అందగానే బ్రేకింగ్ ప్లేట్లతో హడావిడి చేసింది. ఏదైనా రాజకీయ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో పారిశ్రామికవేత్తలు, సంస్థలు విరాళాలు ఇవ్వడం రహస్యమేమి కాదు. సదరు సంస్థ యాన్యువల్ బ్యాలెన్స్ షీట్ లో ఆ ఏడాదిలో రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలు, కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్)లో భాగంగా ఖర్చు చేసిన నిధుల వివరాలను విధిగా ప్రకటిస్తాయి. రాజకీయ పార్టీలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమకు వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్స్ వివరాలన్నీ అదే ఏడాది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు సమర్పిస్తాయి. ఆ వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లోనే ఉంటాయి. పబ్లిక్ డొమైన్ లో ఉన్న వివరాలను సీఎంవో నుంచి మీడియా లీక్ రూపంలో ఇచ్చి హడావిడి చేసింది. కాంగ్రెస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.1,351 కోట్ల విరాళాలు వచ్చాయి. ఆ వివరాలన్ని పబ్లిక్ డొమైన్ లో ఉన్నాయి.

ఫార్ములా –ఈ రేసుకు గ్రీన్ స్పాన్సర్ మాత్రమే.. రేసు నిర్వహణకు ఆర్థిక తోడ్పాటునివ్వడం ద్వారా తమ సంస్థకు పబ్లిసిటీ వస్తుందని ఆశించింది. స్పోర్ట్స్, కల్చరల్, స్పిర్చువల్ ఈవెంట్స్ కు కార్పొరేట్ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరించడం సర్వసాధారణం. కాంగ్రెస్ పార్టీ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు కార్పొరేట్ సోషల్ రెస్పారెన్సిబులిటీ కింద విరాళాలు ఇవ్వాలని వివిధ సంస్థలను కోరుతోంది. సినిమా నిర్మాణ సంస్థలు, హీరోలు, ఇతర నటులు కూడా ఇందులో భాగం కావాలని పదే పదే విజ్ఞప్తి చేస్తోంది. సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి సింగరేణి సంస్థ సహకారంతో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తోంది. రేపు ఇంకేదైనా కార్యక్రమం తలపెట్టినా ఇదే తరహాలో విరాళాలు ఆహ్వానిస్తుంది. ఇందులో తప్పేమి లేదు. పన్ను మినహాయింపులు ఉంటాయి కాబట్టి విరాళాలు ఇచ్చేందుకు సంస్థలు కూడా ఏమాత్రం వెనుకాడవు. ఇదే క్రమంలో గ్రీన్ కో బీఆర్ఎస్ పార్టీ ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేసింది. ఇతర సంస్థలు కూడా కొన్నాయి. ఫార్ములా –ఈ రేసు సెకండ్ సీజన్ నుంచి గ్రీన్ కో తప్పుకోవడంతోనే హెచ్ఎండీఏ ఎకౌంట్ నుంచి రేసు నిర్వహణ కోసం ఎఫ్ఐఏకు నిధులు బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పాటించలేదని చెప్తూ కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

ఫార్ములా –ఈ కేసులో విచారణకు రావాలని కోరుతూ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. లాయర్ తో పాటు విచారణకు వెళ్లడానికి ప్రయత్నించిన కేటీఆర్‌ను ఏసీబీ అనుమతించలేదు. వ్యక్తిగతంగానే హాజరు కావాలని కోరడంతో కేటీఆర్ అందుకు నిరాకరించారు. విచారణకు అడ్వొకేట్‌తో కలిసే హాజరవుతానని లిఖిత పూర్వకంగా ఏసీబీకి సమాచారం ఇచ్చారు. దీంతో గ్రీన్ కో నుంచి బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో లంచాలు ఇచ్చారనే తరహాలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రచారం మొదలు పెట్టింది. అదేదో రహస్యాన్ని తాము బయట పెట్టామని కాసేపు కలరింగ్ ఇచ్చుకుంది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)కి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో ఎన్ని వివరాలు వచ్చాయనే వివరాలను ఆ కాసేపటికే బీఆర్ఎస్ లెక్కలతో సహా బయట పెట్టింది. దీంతో సీఎంవో నుంచి ఇచ్చిన లీక్ కు అంతగా ప్రాధాన్యత లేదన్న విషయం మెయిన్ స్ట్రీమ్ మీడియా ఆలస్యంగా గుర్తించింది. కాంగ్రెస్ పార్టీకి 340 సంస్థల నుంచి 1,351 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వచ్చాయి. అందులో అనేక సంస్థలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పలు ప్రాజెక్టులు చేస్తున్నాయి. అంటే ఆ విరాళాలపై ఏసీబీ విచారణకు కాంగ్రెస్ పార్టీ అంగీకరిస్తుందా? కాంగ్రెస్ కు ఎలక్టోరల్ బాండ్స్ వచ్చాయి కాబట్టి ఏఐసీసీ చీఫ్‌గా ఉన్న మల్లికార్జున ఖర్గేను విచారిస్తారా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. వ్యాపారాలు చేసుకునే అనేక సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం సహజం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎక్కువ విరాళాలు వచ్చాయి. కాంగ్రెస్ సహా ప్రతి రాజకీయ పార్టీకి వివిధ సంస్థలు విరాళాలు ఇచ్చాయి. ఈ మొత్తం ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి జరిగిందే తప్ప ఇందులో ఏమాత్రం చీకటి కోణం లేదు. అయినా ఏదో ఒకరకంగా బుదర జల్లాలనే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లీకులు ఇచ్చి బొక్కబోర్లా పడింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కాళేశ్వరం ఇసుక కాసుల పంట పండిస్తోంది. అన్నారం బ్యారేజీ నుంచి వందలాది లారీల్లో ప్రతినిత్యం ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే బ్యారేజీ సమీపం నుంచి భారీ హిటాచీ మిషన్లతో ఇసుక తవ్వి తీస్తున్నారు. దీంతో అన్నారం బ్యారేజీ ఫౌండేషన్ దెబ్బతినే ప్రమాదముందని ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే ఈ ఇసుక దందాకు మాస్టర్ మైండ్ గా వ్యవహరిస్తుండగా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వారి ముఖ్య అనుచరులు పాత్రదారులుగా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరదలకు గోదావరిలో వేసిన ఇసుక మేటలు మాత్రమే రీచ్‌ల ద్వారా తొలగించాల్సి ఉంటుంది. అది బ్యారేజీలకు నిర్దేశిత దూరం నుంచే తీసుకోవాలి. బ్యారేజీ ఫౌండేషన్ కు ప్రమాదం వాటిల్లేలా ఇసుక తొలగించకూడదు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టులో రెండో బ్యారేజీ అయిన అన్నారం బ్యారేజీకి అత్యంత దగ్గరి నుంచి ఇసుక తవ్వుతున్నారు. ఇసుక తవ్వడంలో నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు.




కాళేశ్వరం బ్యారేజీల్లో ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో పేరుకుపోయిన ఇసుకను తొలగించడానికి మాత్రమే టీజీఎండీసీ (తెలంగాణ మినరల్ డెవపల్‌మెంట్ కార్పొరేషన్) టెండర్ల ప్రక్రియ నిర్వహించింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద నుంచి ఇసుక తీసేందుకు టెండర్లు ఆహ్వానించలేదు. అయినా అన్నారం బ్యారేజీ అప్ స్ట్రీమ్ (ఎగువ), డౌన్ స్ట్రీమ్ (దిగువ) నుంచి ఇష్టారాజ్యంగా ఇసుక తీసి వందలాది లారీల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బ్యారేజీకి అత్యంత సమీపం నుంచి ఇసుక తొలగిస్తుండటంతో మేడిగడ్డ బ్యారేజీ తరహాలోనే అన్నారం బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి రివర్ బెడ్ లో నిర్దేశిత ప్రమాణాలకు ఉండాల్సిన ఇసుక అలాగే ఉంచి ఆపైన పేరుకుపోయిన ఇసుకను మాత్రమే తీయాల్సి ఉన్నా భారీ హిటాచీ మిషన్లు, పొక్లెయిన్లతో నదిగర్భంలోని ఇసుకను కూడా తొలగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇసుక తరలించే లారీల కోసం అన్నారం బ్యారేజీలో, బ్యారేజీ దిగువన ఏకంగా రోడ్డు వేసి రాత్రింబవళ్లు ఇసుకను తరలిస్తున్నారంటే దందా ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. రివర్ బెడ్ లోని ఇసుకను తోడేస్తుండటంతో భూగర్భ జలాలు పడిపోతున్నాయని, గోదావరికి ఇరువైపులా ఉన్న బావులు, బోర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని సమీపంలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఇసుక దందా కోసమే కాళేశ్వరం పడావు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో పేరుకుపోయిన లక్షలాది టన్నుల ఇసుకను తరలించి సొమ్ము చేసుకోవాలనే కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదికను సాకుగా చూపెట్టి కాళేశ్వరం నుంచి నీటి ఎత్తిపోతలు నిలిపివేశారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ వాటికి ప్రమాదమని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని ఆయా బ్యారేజీల్లో గేట్లు ఎత్తి ఇసుకను ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. 2024 యాసంగి సీజన్‌లో కాళేశ్వరంతో అవసరం లేకుండానే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొత్తం ఆయకట్టుకు నీళ్లిస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గప్పాలు కొట్టి ఎస్సారెస్పీ స్టేజీ –2లోని తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల్లోని 2 లక్షల ఎకరాల్లో పంటలను ఎండబెట్టారు. ఎస్సారెస్పీ స్టేజీ –1లో లోయర్ మానేరుకు దిగువన ఉన్న ఆయకట్టులోనూ లక్ష ఎకరాలకు చివరి తడులు ఇవ్వకుండా పొలాలను ఎండబెట్టారు. ఈ ఏడాది కాళేశ్వరంతో పని లేకుండానే ఎస్సారెస్పీ నీళ్లిస్తామని చెప్తూ బ్యారేజీలను కాంగ్రెస్ ప్రభుత్వం పడావు పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రయత్నంగా చూపెట్టడం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఇంకా దెబ్బతీయడమే లక్ష్యంగా ఆయా బ్యారేజీల నుంచి ఇష్టం వచ్చినట్టుగా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక తరలింపును కట్టడి చేయకుంటే మూడు బ్యారేజీలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బొక్కబోర్లా పడ్డ రేవంత్ సర్కార్



**మొదటి పేజీ తరువాయి**

ఫార్ములా –ఈ కేసులో అక్రమాలు జరిగాయని చెప్పే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో సెల్ఫ్ గోల్ చేసుకుంది. గ్రీన్ కో, దాని సబ్సిడరీ సంస్థల నుంచి బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.41 కోట్ల విరాళాలు వచ్చాయని చెప్తూ సీఎంవో నుంచి, కాంగ్రెస్ పార్టీ నుంచి లీకులు ఇచ్చింది. ఆ వెంటనే సోషల్ మీడియాలో పోస్టర్ల రూపంలో విస్తృత ప్రచారం మొదలు పెట్టింది. మెయిన్ స్ట్రీమ్ మీడియా సైతం సీఎంవో నుంచి లీక్ అందగానే బ్రేకింగ్ ప్లేట్లతో హడావిడి చేసింది. ఏదైనా రాజకీయ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో పారిశ్రామికవేత్తలు, సంస్థలు విరాళాలు ఇవ్వడం రహస్యమేమి కాదు. సదరు సంస్థ యాన్యువల్ బ్యాలెన్స్ షీట్ లో ఆ ఏడాదిలో రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలు, కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్)లో భాగంగా ఖర్చు చేసిన నిధుల వివరాలను విధిగా ప్రకటిస్తాయి. రాజకీయ పార్టీలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమకు వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్స్ వివరాలన్నీ అదే ఏడాది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు సమర్పిస్తాయి. ఆ వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లోనే ఉంటాయి. పబ్లిక్ డొమైన్ లో ఉన్న వివరాలను సీఎంవో నుంచి మీడియా లీక్ రూపంలో ఇచ్చి హడావిడి చేసింది. కాంగ్రెస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.1,351 కోట్ల విరాళాలు వచ్చాయి. ఆ వివరాలన్ని పబ్లిక్ డొమైన్ లో ఉన్నాయి.

ఫార్ములా –ఈ రేసుకు గ్రీన్ స్పాన్సర్ మాత్రమే.. రేసు నిర్వహణకు ఆర్థిక తోడ్పాటునివ్వడం ద్వారా తమ సంస్థకు పబ్లిసిటీ వస్తుందని ఆశించింది. స్పోర్ట్స్, కల్చరల్, స్పిర్చువల్ ఈవెంట్స్ కు కార్పొరేట్ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరించడం సర్వసాధారణం. కాంగ్రెస్ పార్టీ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు కార్పొరేట్ సోషల్ రెస్పారెన్సిబులిటీ కింద విరాళాలు ఇవ్వాలని వివిధ సంస్థలను కోరుతోంది. సినిమా నిర్మాణ సంస్థలు, హీరోలు, ఇతర నటులు కూడా ఇందులో భాగం కావాలని పదే పదే విజ్ఞప్తి చేస్తోంది. సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి సింగరేణి సంస్థ సహకారంతో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తోంది. రేపు ఇంకేదైనా కార్యక్రమం తలపెట్టినా ఇదే తరహాలో విరాళాలు ఆహ్వానిస్తుంది. ఇందులో తప్పేమి లేదు. పన్ను మినహాయింపులు ఉంటాయి కాబట్టి విరాళాలు ఇచ్చేందుకు సంస్థలు కూడా ఏమాత్రం వెనుకాడవు. ఇదే క్రమంలో గ్రీన్ కో బీఆర్ఎస్ పార్టీ ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేసింది. ఇతర సంస్థలు కూడా కొన్నాయి. ఫార్ములా –ఈ రేసు సెకండ్ సీజన్ నుంచి గ్రీన్ కో తప్పుకోవడంతోనే హెచ్ఎండీఏ ఎకౌంట్ నుంచి రేసు నిర్వహణ కోసం ఎఫ్ఐఏకు నిధులు బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పాటించలేదని చెప్తూ కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

ఫార్ములా –ఈ కేసులో విచారణకు రావాలని కోరుతూ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. లాయర్ తో పాటు విచారణకు వెళ్లడానికి ప్రయత్నించిన కేటీఆర్‌ను ఏసీబీ అనుమతించలేదు. వ్యక్తిగతంగానే హాజరు కావాలని కోరడంతో కేటీఆర్ అందుకు నిరాకరించారు. విచారణకు అడ్వొకేట్‌తో కలిసే హాజరవుతానని లిఖిత పూర్వకంగా ఏసీబీకి సమాచారం ఇచ్చారు. దీంతో గ్రీన్ కో నుంచి బీఆర్ఎస్ కు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో లంచాలు ఇచ్చారనే తరహాలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రచారం మొదలు పెట్టింది. అదేదో రహస్యాన్ని తాము బయట పెట్టామని కాసేపు కలరింగ్ ఇచ్చుకుంది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)కి ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో ఎన్ని వివరాలు వచ్చాయనే వివరాలను ఆ కాసేపటికే బీఆర్ఎస్ లెక్కలతో సహా బయట పెట్టింది. దీంతో సీఎంవో నుంచి ఇచ్చిన లీక్ కు అంతగా ప్రాధాన్యత లేదన్న విషయం మెయిన్ స్ట్రీమ్ మీడియా ఆలస్యంగా గుర్తించింది. కాంగ్రెస్ పార్టీకి 340 సంస్థల నుంచి 1,351 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వచ్చాయి. అందులో అనేక సంస్థలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పలు ప్రాజెక్టులు చేస్తున్నాయి. అంటే ఆ విరాళాలపై ఏసీబీ విచారణకు కాంగ్రెస్ పార్టీ అంగీకరిస్తుందా? కాంగ్రెస్ కు ఎలక్టోరల్ బాండ్స్ వచ్చాయి కాబట్ట ఏఐసీసీ చీఫ్‌గా ఉన్న మల్లికార్జున ఖర్గేను విచారిస్తారా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. వ్యాపారాలు చేసుకునే అనేక సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం సహజం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎక్కువ విరాళాలు వచ్చాయి. కాంగ్రెస్ సహా ప్రతి రాజకీయ పార్టీకి వివిధ సంస్థలు విరాళాలు ఇచ్చాయి. ఈ మొత్తం ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి జరిగిందే తప్ప ఇందులో ఏమాత్రం చీకటి కోణం లేదు. అయినా ఏదో ఒకరకంగా బుదర జల్లాలనే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో లీకులు ఇచ్చి బొక్కబోర్లా పడింది



# తెలంగాణ

## రైతు భరోసా మార్గదర్శకాలు జారీ

మొదటి పేజీ తరువాయి

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి ఇదివరకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిత్తశుద్ధితో దీన్ని అమలు చేస్తామని రేవంత్ సర్కార్ ఇదివరకే స్పష్టం చేసింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంలో భాగంగా రైతు భరోసా పథకాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు తెలిపింది.

అర్హులైన రైతాంగానికి సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసా నిధులను విడుదల చేస్తామంటూ ఇదివరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి రైతుకు సంక్రాంతికి రైతు భరోసా నిధులను విడుదల చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా అన్నారు.

సంక్రాంతి పండగ నాటికి దీనికి అవసరమైన విధి విధానాలను రూపొందిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రధానమంత్రి–కిసాన్ పథకం విధి విధానాలను కూడా సభ ముందుంచామని పేర్కొన్నారు. వీటన్నింటిపైనా చర్చించి, విలువైన సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సభకు విజ్ఞప్తి చేశారు అప్పట్లో.

1. రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయం మొత్తాన్ని సంవత్సరానికి ఎకరాకు 12,000 రూపాయలకు పెంపు.

2. భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం, ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందించడం, వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని నిర్ణయించింది.

3. రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ (ఆర్ఓఎఫ్ఆర్) పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులు.

4. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో రైతుభరోసా మొత్తం అన్నదాతల ఖాతాలో జమ చేయాలని నిర్ణయం.

5. రైతు భరోసా పథకం అమలు వ్యవహారాలను వ్యవసాయ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ పర్యవేక్షిస్తారు.

6. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఈ పథకానికి ఐటీ భాగస్వామిగా బాధ్యతలను నిర్వర్తిస్తుంది.

7. జిల్లాలకు సంబంధించి రైతు భరోసా పథకం అమలు, ఫిర్యాదులను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లకు అప్పగింత.

## ‘భేషజాలు లేవు, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తాను’

### - సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి విపక్ష నేతలైనా..



విపక్ష నేతలైనా అవసరం ఉన్న చోట వారి అనుభవాన్ని ఉపయోగించుకుంటామని సీఎం రేవంత్ తెలిపారు. ‘పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వం. సభలో పాలకపక్ష నేతకు ఎంత ప్రాధాన్యముండేదో.. ప్రతిపక్ష నేతకు అంతే ప్రాధాన్యం ఉండేది. కాలక్రమంలో ఆ స్ఫూర్తిని కోల్పోయాం. సభలో ఇప్పటివరకూ ఒక ప్రతిపక్ష సభ్యున్ని మేం సస్పెండ్ చేయలేదు. గోదావరి జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి అవసరం. ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉన్నారు. వారితో మాట్లాడి భూ సేకరణకు సహకరించాలి. తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడానికి కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పూర్తవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. ఒకప్పుడు రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. నేడు 9వ స్థానానికి పడిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్నాయి. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదు ప్రపంచస్థాయి నగరాలతో. రాష్ట్ర అంశాలపై ఇక్కడ కూడా అన్ని పార్టీలు కలిసి పని చేద్దాం.’ అని సీఎం పిలుపునిచ్చారు.

### ‘భిన్నాభిప్రాయాలు ఓకే కానీ..’

నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని.. కానీ మనస్పర్థలు మాత్రం రాకూడదని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. విద్యాసాగర్‌రావుతో 40 ఏళ్లు కలిసి పని చేశానని చెప్పారు. రాష్ట్రంలో ఏబీవీపీ, బీజేపీ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. గోదావరి జలాలు మళ్లిస్తే తప్ప తెలంగాణ బతుకు లేదని ఎన్నో ఏళ్ల క్రితమే విద్యాసాగర్‌రావు చెప్పారని గుర్తు చేశారు. రాయలసీమకూ 100 టీఎంసీలు తరలించాలని ఆయన ఆకాంక్షించారన్నారు.

### ‘అదే పెద్ద సవాల్’

దేశంలో ఇంకా ఐదో వంతు పేదరికం ఉందని.. దానికి పరిష్కారం చూపాలని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ‘యువతలోని శ్రమశక్తిని బయటకు తీయడమే ఇప్పటి నేతలకు అసలైన సవాల్. వారిని ప్రోత్సహించకుంటే దురలవాట్లకు లోనవుతారు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ఆలోచన అభినందనీయం. గిరిజన ప్రాంతాల్లోని రూ.వేల కోట్ల విలువైన సంపదను వెలికితీసి దాన్ని వారి అభివృద్ధికి వినియోగించాలి. హైడ్రా తరహాలోనే గిరిజన భూ సమస్యల పరిష్కారానికి ఓ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.’ అని పేర్కొన్నారు.

## దళిత మంత్రికి ఘోర అవమానం

మొదటి పేజీ తరువాయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిప్యూటీ సీఎంగా పని చేసిన దామోదర తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేతల్లో ఒకరు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. ఉస్మానియా హాస్పిటల్ కు కొత్త బిల్డింగ్ నిర్మించాలని గతంలోనే నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడున్న బిల్డింగ్ హెరిటేజ్ స్ట్రక్చర్ కావడంతో దానిని సంరక్షించాలని కోరుతూ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ లో కొత్త భవనం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.

పోలీస్ శాఖ అధీనంలో ఉన్న స్థలం బదలాయింపు సహా ఇతర ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇంత కీలకమైన సమావేశానికి మంత్రిని ఎందుకు పిలువలేదన్న చర్చ సెక్రటేరియట్‌తో పాటు గాంధీ భవన్ లో పెద్ద ఎత్తున సాగుతోంది. ఉస్మానియా కొత్త బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన సమావేశం గురించి మంత్రి పేషి ఆరా తీయగా.. ఇది ఓన్లీ ఆఫీసర్స్ మీటింగ్ అని సీఎంవో నుంచి సమాధానమిచ్చినట్టు తెలుస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ భవన నిర్మాణానికి టెండర్లు పిలవాల్సింది, భవనం నిర్మించాల్సింది ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్. సంబంధిత శాఖ మంత్రికి కూడా ఈ సమావేశానికి ఆహ్వానం అందలేదు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా ఉన్న మరో సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఈ సమావేశానికి ఆహ్వానం లేదని తెలిసింది. ఉస్మానియా యూనివర్సిటీ భవన నిర్మాణం అనేది ప్రభుత్వ విధాన నిర్ణయమే తప్ప.. సీఎం సొంత వ్యవహారం కాదు. ప్రభుత్వం అన్నప్పుడు ఏ నిర్ణయమైనా కేబినెట్ కలెక్టివ్‌గా తీసుకోవాలి. విధాన పరమైన నిర్ణయాలు తీసుకునేప్పుడు సంబంధిత శాఖ మంత్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ సంప్రదాయాలను పక్కన పెట్టి ప్రభుత్వం అంటేనే తాను అన్నట్టుగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేతలు మండిపడుతున్నారు.

## రైతుభరోసాలో కోతలతో రైతులు నష్టపోతున్నారు

### : హరీశ్ రావు



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో నిలదీస్తున్నారన్నారు.

రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని హరీశ్ రావు ఆరోపించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎకరానికి 9 వేలు ఎగబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. రైతులకు, రైతు కూలీలకు రూ. 15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు కోతలు పెడుతోందని మండిపడ్డారు. మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని చెప్పిన రేవంత్.. ఇప్పుడెందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

ఇదేనా కాంగ్రెస్ చెప్పిన రైతు రాజ్యం అని హరీశ్ రావు నిలదీశారు. కౌలు రైతుకు రైతుబంధు ఎగబెట్టినందుకు పాలాభిషేకాలు చేయాలా? అని ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకుల మాటలు దాటాయని.. ఇప్పుడు కోతలు పెడుతున్నారని మండిపడ్డారు. ఒక ఎకరం ఉన్నా.. అంతకంటే తక్కువగా ఉన్నా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలన్నారు. వారికి 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతు కూలీలు నష్టపోతారన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు హరీశ్ రావు. రైతు రుణమాఫీ కాని పలువురు రైతుల వివరాలను హరీశ్ రావు ఈ సందర్భంగా వెల్లడించారు. రుణమాఫీ కాకపోవడంతో పలువురు రైతులు ఆత్మహత్యలకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఓ రైతు ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమవగా తానే ఆపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసి రైతులందరికి రుణమాఫీ అందేలా చేస్తామన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకే కేసులు,

## తెలంగాణలోకి కొత్త మద్యం బ్రాండ్లు!

తెలంగాణ రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజుల నిర్ణీత గడువు ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సమీక్షించారు. ఇప్పటికే తెలంగాణ బివరేజెస్ కార్పొరేషన్ కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ చెప్పారు.

ఆయా కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరగాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిన విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని.. పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు.

హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారు. ఏడాదిగా ఎక్సైజ్ శాఖ ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తుండగా, గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను క్రమంగా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్.. ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ - ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని, అందువల్లే మైనారిటీలపై ఆయన వివక్ష చూపుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత సైతం మైనారిటీ ఎజెండాతో సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని, మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేసినా వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో మత కల్లోలాలు జరగలేదు

నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పటికీ, సీఎంగా కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పలుచోట్ల మతకల్లోలాలు జరిగాయి. వీటిని నిరోధించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గంగా జమునా తెహజీబ్ లా ఉన్న తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చుపెడుతోంది కాంగ్రెస్. మైనారిటీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ విస్మరించింది.

### చెవేళ్ల డిక్లరేషన్ ఏమైంది..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు చేస్తామని ప్రకటించి, ఓట్లు పడ్డాక మైనార్టీలను కాంగ్రెస్ పక్కనపెట్టింది. ఏడాది పూర్తయినా మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది ? మైనారిటీ డిక్లరేషన్ ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. బడ్జెట్‌లో మైనారిటీలకు కేటాయించిన మొత్తంలో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదు. 3 వేల కోట్లు కేటాయించినా కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అన్ని వర్గాల ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చింది. వారి పాలన ఏడాది పూర్తయినా కాంగ్రెస్ గ్యారంటీల అమలుకు ఏ గ్యారంటీ లేదు. బీఆర్ఎస్ హయాంలో కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద లక్షకు పైగా ఆర్థిక సాయం అందుతుండేది. కాంగ్రెస్ ను గెలిపిస్తే తులం బంగారం, లక్ష రూపాయాలు ఇస్తామని చెప్పి ప్రజల్ని మోసం చేశారు. షాదీ ముబాకరక్ కింద పెళ్లి చేసుకుంటున్న ఆడబిడ్డల కుటుంబాలకు తులం బంగారం లేదు, లక్ష రూపాయలు ఇవ్వకుండా పెండింగ్ లో పెడుతున్నారు. నిజామాబాద్ లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలి. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని’ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు.



## మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు - హరీశ్‌రావు



ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని పోలీసులే ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. హోం మంత్రి, ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు.

కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్ల మీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం చేసి, అందుకు విరుద్ధంగా రేవంత్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని అన్నారు. మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు చుట్టే పోలీసుల్ని తిప్పడంతో రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని తెలిపారు. 23 శాతం క్రైం రేట్ పెరిగిందని.. మతకలహాలు కూడా పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాడుల సంస్కృతి మార్చుకుంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రపతి పాలన పెట్టి అయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యకు ఇక చెక్..
## కొండలూ, గుట్టలెక్కాల్సిన పనిలేదు!



ముఖ్యమైన ఫోన్ కాల్ మాట్లాడుతూ ఉంటాం.. అకస్మాత్తుగా ఉన్నట్టుండి కాల్ కట్ అవుతుంది. చూస్తే నో సిగ్నల్.. ఎక్కడో దూరంగా ఉన్న కుటుంసభ్యులను వీడియో కాల్ ద్వారా ఆత్మీయంగా పలకరిద్దామనుకుంటాం. కానీ ఇంటర్నెట్ సిగ్నల్ రాదు. నిత్య జీవితంలో ఇలాంటి సమస్యలను మనం రోజు చూస్తూనే ఉంటాం. ఇక మారుమూల గిరిజన గ్రామాల్లో అయితే ఈ సమస్యలు మరింత ఎక్కువ. అక్కడ సిగ్నల్ కోసం కొండలు, గుట్టలూ ఎక్కాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇలాంటి పరిస్థితుల నుంచి మార్పు తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మారుమూల గిరిజన గ్రామాలకు కూడా 4జీ సిగ్నల్ అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలుచోట్ల సెల్ టవర్ల నిర్మాణం జరుగుతోంది. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలు, మారుమూల పల్లెలకు సైతం సెల్‌ఫోన్ సిగ్నళ్లు అందేలా టవర్ల నిర్మాణం జరుగుతోంది.

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ సహకారంతో ఏపీలో పలు గిరిజన ప్రాంతాల్లో సెల్ ఫోన్ టవర్లు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్వతీపురం మన్యం జిల్లాలోనూ కొత్తగా సెల్ టవర్ల నిర్మాణం జరుగుతోంది. పార్వతీపురం, పాచిపెంట, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సీతంపేట, సాలూరు, జియ్యమ్మవలస, భామిని, మక్కువ మండలాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో సంస్థలు సెల్ ఫోన్ టవర్ల నిర్మాణానికి ముందుకు వచ్చాయి. తొలి దశలో 190 గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే కొండ ప్రాంతాల్లో నిర్మాణం కష్టతరంగా మారింది.

సెల్ టవర్ల నిర్మాణ సామాగ్రిని కొండప్రాంతాలకు తరలించడం కష్టంగా మారింది. ఇందుకోసం అటవీ ప్రాంతంలో రోడ్డు వేయాలంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులతో చర్చించి కొన్ని ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణానికి అనుమతి తీసుకుంటున్నారు. మరికొన్ని చోట్ల మట్టి రోడ్లు నిర్మించనున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల సెల్ టవర్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగతా వాటిని కూడా వేగంగా పూర్తిచేసేలా ప్రయత్నిస్తున్నారు.

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 2,305 చోట్ల కొత్తగా 4జీ సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ సహా ఇతర ప్రైవేట్ టెలికాం సంస్థల భాగస్వామ్యంతో 4జీ సెల్ టవర్ల ఏర్పాటు జరుగుతోంది. ఇప్పటికే కొన్నిచోట్ల సెల్ టవర్ల నిర్మాణం పూర్తికాగా.. మిగతా చోట్ల పనులు జరుగుతున్నాయి. ఇవన్నీ పూర్తయితే 5,423 మారుమూల గ్రామాలకు సెల్‌ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెప్తున్నారు.



# ఆంధ్ర

# ఏపీకి మరో కీలక ప్రాజెక్టు..
## కుదిరిన ఒప్పందం.. దేశంలోనే తొలిసారిగా మన దగ్గరే!

ఆంధ్రప్రదేశ్‌లో మరో కీలక ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. చిప్‌ల తయారీ రంగంలో భారతదేశాన్ని గ్లోబల్ లీడర్‌గా మార్చే క్రమంలో చరిత్రాత్మక అడుగుపడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ వేదిక కావటం విశేషం. భారతదేశంలోనే తొలి ప్రైవేట్ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానుంది. ఇందుకోసం ఇండీచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్, జపాన్‌కు చెందిన యిటోవా మైక్రో టెక్నాలజీ లిమిటెడ్ కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఎంవోయూ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ.14000 కోట్లతో భారీ సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నారు. ఇదే కనుక జరిగితే దేశంలోనే తొలి ప్రైవేట్ సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీగా ఇది నిలుస్తుంది.

హైదరాబాద్‌లో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. అవగాహన ఒప్పందం జరిగిన విషయాన్ని ఏపీ మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సుమారుగా 130 ఎకరాల్లో ఈ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 2 వేలు, పరోక్షంగా 10 వేల మందికి ఉపాధి దక్కుతుందని అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద.. రెండున్నరేళ్లలోనే పరిశ్రమను ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ తయారీ కేంద్రంలో తొలుత నెలకు పదివేల వేఫర్స్ తయారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం రెండు మూడేళ్లలో ఈ సంఖ్యను 50 వేలకు పెంచాలని భావిస్తున్నారు.

ఇందులో ప్రధానంగా సిలికాన్ కార్బైడ్ చిప్‌లు తయారీ చేస్తారు. 2024 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెమీ కండక్టర్ పాలసీని ప్రకటించింది. ఏపీని ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీ కండక్టర్స్ తయారీ హబ్‌గా మార్చాలని ఇందులో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అందులో భాగంగానే ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో ఈ సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమకు ఎంవోయూ కుదిరింది. మరోవైపు ఒప్పందం జరిగిన విషయాన్ని ఎక్స్ వేదికగా నారా లోకేష్ వెల్లడించారు. ఇండిచిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్, జపాన్‌కు చెందిన యిటోవా మైక్రో టెక్నాలజీ లిమిటెడ్ భాగస్వామ్యంతో దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

ఇక్కడ తయారు చేసే సిలికాన్ కార్బైడ్ చిప్‌లు ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం వంటి వాటికి అవసరమని లోకేష్ ట్వీట్ చేశారు. కర్నూలులోని ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు నారా లోకేష్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ సెమీ కండక్టర్ హబ్‌గా ప్రోత్సహించేందుకు ఇది ఉపకరిస్తుందని నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వినూత్న విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రతిభను పెంపొందించడం ద్వారా పరిశ్రమలను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని నారా లోకేష్ తెలిపారు. గ్లోబల్ సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌లో భారతదేశం స్థానాన్ని మరింత మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నామంటూ ట్వీట్ చేశారు.



# ముఖ్యమంత్రే ఇంటికి వచ్చి కాఫీ చేసిస్తే..
## కాదనగలమా! ఇంతకీ ఎవరా మహిళ?



సాధారణంగా మన ఇంటికి ఎవరైనా బంధువులు వస్తేనో.. లేదా కొత్తవాళ్లు వస్తే తెగ హడావిడి పడిపోతుంటాం. పైపెచ్చు కొంచెం ఆందోళన కూడా ఉంటుంది. ఏం చేస్తే ఏం వంకలు పెడతారో.. ఏమంటే ఏం వస్తుందోనని కంగారుపడతాం. ఇక మనింటికి ఏ ఎమ్మెల్యేలోనో, ఎంపీనో వస్తున్నాడంటే ఈ కంగారు మరింత పెరుగుతుంది. కానీ తిరుపతి జిల్లా తిరుచానూరులోని ఓ మహిళ ఇంటికి నేరుగా ముఖ్యమంత్రే వెళ్లారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేరుగా ఓ మహిళ ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబం యోగక్షేమాలు వాకబు చేశారు. ఇక సీఎమ్మే నేరుగా ఇంటికి వచ్చేసరికి ఆ కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చంద్రబాబుకు ఎదురేగి స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు.

ఇక ఇంట్లోకి వెళ్లగానే ఏ ముఖ్యమంత్రి అయినా ఏం చేస్తారు.. అక్కడే ఓ చోట కూర్చుని, ఆ ఇంట్లోని వారందరినీ తన ముందేసుకుని, ఎలా ఉన్నారు, ఏం చేస్తున్నారు.. ప్రభుత్వం ఎలా పనిచేస్తోంది.. మీకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ వివరాలు అడుగుతారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. కానీ ఇక్కడ చంద్రబాబు అలా చేయలేదు. నేరుగా వారింటిలోని కిచెన్ వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న ఇంటి ఇల్లాలిని ఏమ్మా ఎలా ఉన్నావ్ అంటూ వాకబు చేశారు. ఆ తర్వాత ఇంట్లో పాలు ఉన్నాయా., కాఫీ పొడి, టీ పొడి ఉన్నాయా అంటూ వివరాలు అడిగారు. దీంతో ఆ మహిళ కాస్త ఆశ్చర్యానికి గురైంది. ఆ సంభ్రమాశ్చర్యాలతోనే ఉన్నాయ్ సర్ బదులిచ్చింది.

ఇంకేముంది లైటర్ తీసుకుని స్టవ్ ముట్టించారు చంద్రబాబు.. పాలు, చక్కెర, టీ పొడి ఇలా కలుపుతూ చక్కని, చిక్కనైన టీ తయారు చేశారు. అనంతరం ఇంటి సభ్యులతో కలిసి టీ తాగుతూ వివరాలు కనుక్కున్నారు. ఇదంతా ఎందుకు జరిగిందంటే.. సీఎం చంద్రబాబు తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకాన్ని ఆదివారం రోజు ప్రారంభించారు. అనంతరం ఓ ఇంట్లోకి వెళ్లి స్టవ్ వెలిగించి టీ పెట్టారు. ఆ ఇంటి సభ్యులతో మాట్లాడారు. అలాగే పైప్‌లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య తేడా గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇక సీఎం స్వయంగా తమ ఇంటికి వచ్చి తన చేతులతో టీ పెట్టి.. తమ సమస్యలను అడగటంతో ఆ కుటుంబం ఆనందంలో మునిగిపోయింది.

మరోవైపు తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఏపీని త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని అన్నారు. భవిష్యత్‌లో ఇక్కడి నుంచే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయని చంద్రబాబు వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్లాన్ చేస్తున్నామని.. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించినట్లు చంద్రబాబు చెప్పారు.వస్థానం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలిరావటంతో తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారు. మరికొందరికి గాయాలయ్యాయి. అయితే గాయపడిన వారు క్రమంగా కోలుకుంటున్నారు. ఇక గాయాల నుంచి కోలుకున్న వారికి తిరుమల వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని టీటీడీ మాట ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం తొక్కిసలాట ఘటనలో గాయపడి కోలుకున్న 28 మంది భక్తులకు ఆదివారం వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు.

తిరుపతి తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు, గాయాలైన వారికి రూ.2 లక్షలు పరిహారం ఇస్తామని టీటీడీ గతంలో ప్రకటించింది. అలాగే గాయాల నుంచి కోలుకున్న వారికి ప్రత్యేక దర్శనం చేయించాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. టీటీడీ ఛైర్మన్ ఆదేశాల ప్రకారం ఆదివారం బాధిత భక్తులకు టీటీడీ ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం చేయించింది.


అనంతరం మీడియాతో మాట్లాడిన భక్తులు.. ప్రభుత్వం, టీటీడీ బోర్డు, అధికారులు తమను చాలా జాగ్రత్తగా చూసుకున్నారని చెప్పారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేసి వైకుంఠ ద్వార దర్శనాన్ని ప్రత్యేకంగా చేయించినట్లు తెలిపారు. పరిహారం అందించి, తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునే ఏర్పాట్లు చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మరోవైపు తిరుపతి తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు టీటీడీ పరిహారం అందిస్తోంది. ఈ ఘటనలో విశాఖకు చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కంచరపాలెనికి చెందిన శాంతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలోనే హోం మంత్రి వంగలపూడి అనితతో పాటుగా టీటీడీ సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, ఎంఎస్ రాజు, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ విష్ణుకుమార్ రాజు బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. కంచరపాలెంలోని శాంతి ఇంటికి వెళ్లిన బృందం.. ఆమె కుటుంబానికి రూ.27.50 లక్షల పరిహారం చెక్కు అందించారు.. మృతుల కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీశైలంలో కనుల పండువలా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు..
### భృంగివాహనంపై విహరించిన ఆదిదంపతులు..

సాధారణంగా మన ఇంటికి ఎవరైనా బంధువులు వస్తేనో.. లేదా కొత్తవాళ్లు వస్తే తెగ హడావిడి పడిపోతుంటాం. పైపెచ్చు కొంచెం శ్రీగిరులపై సంక్రాంతి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భృంగివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పంచాహ్నిక దీక్షతో ఏడు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో రెండోరోజు ఉదయం స్వామిఅమ్మవార్లకు విశేష నిర్వహించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ వేదపండితులు, అర్చకులు యాగశాలలో చండీశ్వరస్వామి, జపాలు, పంచావరణార్చనలు, నిత్యవాహనాలు, రుద్రహోమం, మండపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం ప్రదోష కాలపూజలు, హోమాలు, జపానుష్టానాలు జరిపించారు.

అనంతరం ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలోస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణలో భృంగివాహనంపై వేంచేపు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత గ్రామోత్సవం నిర్వహించారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు, నందిమండపం నుంచి బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు ఉత్సవం కనుల పండువలా సాగింది. భక్తుల శివనామస్మరణలతో ఆలయ పరిసరాలు హోరెత్తాయి. చెంచుకళాకారుల జానపదాలు, కోలాటాలు, హరిదాసులు విన్యాసాలతో సందడిగా ఉత్సవం సాగింది.



# మాట నిలబెట్టుకున్న టీటీడీ..
## వారికి ప్రోటోకాల్ దర్శనం




తిరుమల తిరుపతి దేవస్థానం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలిరావటంతో తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారు. మరికొందరికి గాయాలయ్యాయి. అయితే గాయపడిన వారు క్రమంగా కోలుకుంటున్నారు. ఇక గాయాల నుంచి కోలుకున్న వారికి తిరుమల వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని టీటీడీ మాట ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం తొక్కిసలాట ఘటనలో గాయపడి కోలుకున్న 28 మంది భక్తులకు ఆదివారం వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు.

తిరుపతి తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు, గాయాలైన వారికి రూ.2 లక్షలు పరిహారం ఇస్తామని టీటీడీ గతంలో ప్రకటించింది. అలాగే గాయాల నుంచి కోలుకున్న వారికి ప్రత్యేక దర్శనం చేయించాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. టీటీడీ ఛైర్మన్ ఆదేశాల ప్రకారం ఆదివారం బాధిత భక్తులకు టీటీడీ ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం చేయించింది.

అనంతరం మీడియాతో మాట్లాడిన భక్తులు.. ప్రభుత్వం, టీటీడీ బోర్డు, అధికారులు తమను చాలా జాగ్రత్తగా చూసుకున్నారని చెప్పారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేసి వైకుంఠ ద్వార దర్శనాన్ని ప్రత్యేకంగా చేయించినట్లు తెలిపారు. పరిహారం అందించి, తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునే ఏర్పాట్లు చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మరోవైపు తిరుపతి తొక్కిసలాట ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు టీటీడీ పరిహారం అందిస్తోంది. ఈ ఘటనలో విశాఖకు చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కంచరపాలెనికి చెందిన శాంతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలోనే హోం మంత్రి వంగలపూడి అనితతో పాటుగా టీటీడీ సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, ఎంఎస్ రాజు, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ విష్ణుకుమార్ రాజు బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. కంచరపాలెంలోని శాంతి ఇంటికి వెళ్లిన బృందం.. ఆమె కుటుంబానికి రూ.27.50 లక్షల పరిహారం చెక్కు అందించారు.. మృతుల కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు.



## సీఎం కుర్చీ కోసం కర్ణాటకలో మొదలైన కొట్లాట

మొదటి పేజీ తరువాయి

చాలా మంది ఎమ్మెల్యేలను డీకే తన గుప్పిట్లో పెట్టుకున్నారని సమచారం. మీడియాతో మాత్రం ఆయన హైకమాండ్ చెప్పినట్టే నడుచుకుంటాం అని చెప్పారు. కానీ కర్నాటక లో తెరవెనుక రాజకీయ పరిణామాలు చాలా వేగంగా ముందుకు కదులుతున్నాయి అని, తెలంగాణ కు చెందిన నేతలు కూడా డీకే సీఎం కుర్చీ ఎక్కేందుకు కావలసిన మంతనాలు జరుపుతున్నారని సమచారం.

# మాజీ ఎంపీ మంద జగన్నాథం కన్నుమూత



మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం కన్నుమూశారు. ఆయన వయస్సు 73 ఏళ్లు . గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతోన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 1996లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీలో మందా జగన్నాథం చేరారు.

అనంతరం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచారు. ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుసగా జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు.. 1996, 1999, 2004, 2009 ఆయన ఎంపీగా విజయం సాధించారు. అయితే 2009లో ఆయన టీడీపీ వీడి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆయన ఎంపీగా అదే స్థానం నుంచి గెలుపొందారు.

ఇక 2014లో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలు.. అంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. ఆయన కాంగ్రెస్ పార్టీ వీడి.. నాటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)లో చేరారు. అదే సమయంలో అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరగడంతో.. టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నాగర్ కర్నూల్ స్థానం నుంచి బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు.

ఈ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో మందా జగన్నాథం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. కానీ నాటి కేసీఆర్ ప్రభుత్వం ఆయన సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. అందులోభాగంగా.. 2018లో న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ప్రత్యేక ప్రతినిధిగా నియమించింది. దీంతో ఆయనకు కేబినెట్ హెూదా సైతం కేటాయించింది. ఈ పదవి కాలం పూర్తయిన అనంతరం ఆయనకు ఈ పదవిని మరోసారి రెన్యూవల్ సైతం చేసింది.

ఇక 2023 ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

గతేడాది డిసెంబర్ చివరి వారంలో మంద జగన్నాథం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతోన్నారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు నిమ్స్‌కు తరలించారు. ఆయన్ని నిమ్స్‌లోని ఆర్ఐసీయూ విభాగంలో ఉంచి వైద్యులు చికిత్స అందించారు. అయితే ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. నాటి నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన.. ఆదివారం సాయంత్రం కన్నుమూశారు.

ఇక ఆయన కుమార్తె మంద పల్లవి.. ఎంఎస్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన పెద్ద కుమారుడు మంద శ్రీనాథ్. బీటెక్ మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసి.. సోషల్ వర్కర్‌గా కొనసాగుతోన్నారు. చిన్న కుమారుడు మంద విశ్వనాథ్.. ఎంబీబీఎస్ చదవి.. వైద్యుడిగా కొనసాగుతోన్నారు.ం

# రైతుల్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం - హరీశ్‌రావు

### రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?



రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. వానాకాలం గుండు సున్నా.. యాసంగికి ఎగవేతలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడం లేదని.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నోరు పెంచి అరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తానని చెప్పి 9 వేలు ఎగ్గొట్టి ఆరు వేలు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే రైతు భరోసా అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్లకు లాభం కలిగించేలా సర్కారు చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీలో మట్టిపనికి పోయేటోల్లకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి లేకుండా పోయిందని.. మెడమీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా అని అన్నారు. మట్టిపనికి పోయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కనపడ్డ దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ అన్నాడని.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గుండాలతో కొట్టించుడు, చిల్లరగాల్లతో తిట్టించుడు మానుకోవాలని హితవు పలికారు. అడుగడుగునా దగాతో రైతుల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని అన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్లు గల్లల వేసుకోవడానికి ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# యువత వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**మండలంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు**

**వెంకటాపూర్ బిజెపి మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్**




వెంకటాపూర్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): యువత వివేకనందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని వెంకటాపూర్ బిజెపి మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పాలంపేట గ్రామంలో స్వామి వివేకానందుని జయంతి రోజైన జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలంపేట గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంస్కృతిని ఎలుగెత్తి చాటిన మహనీయ వ్యక్తి స్వామి వివేకానందుడు అని అన్నారు. వివేకానందుని ఆశయాలు మాత్రం చిరస్థాయిలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. భారతదేశంలో గొప్ప వజ్రం లాంటి మహెూన్నతమైన వ్యక్తిగా స్వామి వివేకానందుడు వెలుగొందుతున్నాడని కొనియాడారు. అనంతరం బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు నూతనంగా రెండవసారి మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పైడాకుల మల్లేశును పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్ ,నాగేశ్వరరావు ,వీరస్వామి, సురేష్ ,కుమారస్వామి ,శ్రీనివాస్, ధర్మయ్య, రామ్దాస్, సంతోష్, వినోద్, విక్రాంత్ ,నాగరాజు ,ధరమ్ సింగ్ ,మొగిలి ,నరసయ్య తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మాతంగి నరసయ్య స్మారకార్థం మాతంగి సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రామగుండం12 జనవరి (క్రాంతిన్యూస్ ): సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 46వ డివిజన్ లోని మాతంగి కుటీర పరిశ్రమ మైదానంలో మాతంగి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులతో మైదానాన్ని అలంకరించారు .ఈ సందర్భంగా మాతంగి సునీత మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి అభినందనలు తెలియచేసారు .మన పుట్టిన ఊరును మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం అనేది చాలా ముఖ్యం,మన సాంప్రదాయాలు కాపాడాలి మన పిల్లలకు, నేటి తరానికి మన పండుగలు,వాటి గొప్పతనాన్ని గుర్తుచేస్తూ పాల్గొన్న ప్రతి మహిళలకు ఔత్సాహిక బహుమతులు మరియు మొదటి బహుమతి గా సరోజన,ద్వితీయ బహుమతి అనూష , తృతీయ బహుమతి నల్లాల జ్యోతి, గెలిచారు అనంతరం మాతంగి సునీత ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాతంగి రేణుక ,దుబ్బా కోటేష్ ,రగుపతి , నెరేల రాజు ,రాజేశం తదితరులు పాల్గొన్నారు అనంతరం రాస మల్ల రవితేజ చేతుల మీదుగా ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు

# మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం..!





తెలంగాణ సమాచార, ప్రసారాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద మంత్రి ప్రయాణిస్తున్నకారు టైర్లు రెండు పేలిపోయాయి. దీంతో కారు అదుపు తప్పినా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రి పొంగులేటికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత మంత్రి పొంగులేటి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం నగరానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య కూడా ఉన్నారు.

# రక్తదానం చేద్దాం...ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించుకుందాం



ఖానాపూర్12 జనవరి (క్రాంతిన్యూస్ ): ఉట్నూర్ : రక్తహీనతతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికీ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను కాపాడిన వాళ్ళమవుతామని,రక్తదానం అన్ని దానాల కంటే గొప్పదానమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని సరస్వతి శిశు మందిర ఆవరణలో హెడ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅథితిగా హాజరయ్యారు.ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాజ హితం కోసం హెడ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నిరుపేద విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ...ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. నిస్వార్ధంతో చేస్తున్న ఈ సేవలను ప్రజలేప్పుడు మర్చిపోరని అన్నారు. గ్రామీణ స్థాయిలలో హెడ్ సొసైటీ సంస్థ సేవలను విస్తరింపజేయాలని సూచించారు.అనంతరం రక్తదాన శిభిరంను ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జాదవ్ శ్రీకాంత్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావ్,ఆదిలాబాద్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద యువతకు స్ఫూర్తి

**ఎబివిపి జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్**



ములుగు జిల్లా ప్రతినిధి12 జనవరి (క్రాంతిన్యూస్ ): అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో 162వ స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ మాట్లాడుతూ వివేకానంద యువతకు స్ఫూర్తి.మనమంతా దేశ నిర్మాణం కోసం సమాజం కోసం పని చేయాలి.మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా సైబర్ నేరగాలు పంపించే లింకులకు మోసపోకుండా మనకు ఉన్నటువంటి మేధస్సును జ్ఞానాని పంచుకుంటూ జీవితాన్ని కొనిసోగించాలి అని అనరు. ఈ కార్యక్రమంలో వరుణ్ ,నితిన్ ,భారత్ ,జహీర్,నిర్మల్ ,వంశి ,అరుణ్ తదితరులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ.




వరంగల్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం సిద్ధాపూర్ గ్రామంలోరోటరీ క్లబ్ ఆఫ్ హనంకొండ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ. చేయడం జరిగింది.రోటరీ క్లబ్ ఆఫ్ హనంకొండ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన లో ఈరోజు జడ్పీహెచ్ఎస్ సిద్దాపూర్ పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందించారు.బాగా చదివి మంచి మార్కులు 10/10 జి పి ఏ సాధించాలని విద్యార్థి విద్యార్థినులకు మనోధయాన్ని నింపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ , రోటరీ క్లబ్ సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ గంగోజుల నరేష్, ఉపాధ్యాయులు, పూర్వ ఎస్ఎంసి చైర్మన్ రామకృష్ణ, విజయ్ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# విశ్వ శాంతి పాఠశాల పదవ తరగతి 2005-06 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామగుండం12 జనవరి (క్రాంతిన్యూస్ ): పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2005-06 సంవత్సరం చెందిన పదవ తరగతి తెలుగు మీడియం విశ్వశాంతి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గెట్ టుగెదర్ , ఆత్మీయ సమ్మేళనం చేశారు .వీరికి బోధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారు చూపిన మార్గంలోనే సమాజంలో గౌరవం గా ఉంటూ ఉన్నతంగా ఉంటున్నామని తెలియచేశారు .పదవ తరగతి వరకు జరిగిన సంఘటనలను తీపి జ్ఞాపకాలని గుర్తు చేశారు .అప్పటి గురువులు కన్నూరి లక్ష్మణరావు, బి రమేష్, మధు, ప్రభాకర్, అనిల్, శాహేదా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆరోగ్య క్రాంతి



## డార్క్ చాక్లెట్లతో ఇన్ని లాభాలు ఉన్నాయా..?



హెల్త్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): చాక్లెట్లు అంటే ఇష్టం ఉండనిది ఎవరికి చెప్పండి. చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది వాటిని ఇష్టంగా తింటారు. అయితే చాక్లెట్లలో అనేక రకాలు ఉంటాయి. కానీ డార్క్ చాక్లెట్లు మాత్రం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిల్లో కొకొవా అధికంగా ఉంటుంది. చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటాయి. అలాంటి చాక్లెట్లను తింటే మన ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్లలో అనేక పోషకాలు ఉంటాయి. పలు విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటే ఆరోగ్య పరమైన లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. డార్క్ చాక్లెట్లను తింటే అసలు ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

గుండె పోటు వచ్చే చాన్స్ తగ్గుతుంది..

డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాల్స్ అనబడే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతగానో మేలు చేస్తాయి. రక్తనాళాలను ప్రశాంత పరుస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. దీని వల్ల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనం ప్రకారం డార్క్ చాక్లెట్లను తరచూ తినే వారిలో గుండె పోటు వచ్చే చాన్స్ 37 శాతం వరకు తక్కువగా ఉంటుందని తేల్చారు. అలాగే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు 29 శాతం వరకు తగ్గుతాయని చెప్పారు. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

అధిక కొలెస్ట్రాల్..

ప్రస్తుతం చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే డార్క్ చాక్లెట్లను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లలో ఉండే కొకొవా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని తేల్చారు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయని వారు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి డార్క్ చాక్లెట్లు ఎంతో మేలు చేస్తాయని వారు అంటున్నారు. వీటిని తింటే దయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో దయాబెటిస్ అదుపులోకి వస్తుంది.

మూడ్ మారుతుంది..

డార్క్ చాక్లెట్లు ప్రీ బయోటిక్ ఆహారం జాబితాకు చెందుతాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. డార్క్ చాక్లెట్లను తింటే మూడ్ మారుతుంది. ఒంటరితనం ఫీల్ అయ్యే వారు డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్ బారిన పడిన వారిలో 85 శాతం మేర ప్రభావం చూపిస్తాయని తేలింది. కనుక మూడ్ బాగా లేనివారు, ఒత్తిడి, ఆందోళన ఉన్నవారు డార్క్ చాక్లెట్లను తింటుండాలి. ఇక వీటిని తింటే శరరీంలో న్యూరాన్లు సైతం యాక్టివ్ అవుతాయి. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది. ఇలా డార్క్ చాక్లెట్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## బిర్యానీ ఆకులతో కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ కంట్రోల్ చేసుకోవచ్చా..



హెల్త్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుత కాలంలో దయాబెటిస్ పెద్ద ప్రమాదంగా మారింది. దేశంలో దయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారితో బాధపడుతున్నారు. దయాబెటిస్ వచ్చిన వారి రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గులకు గురవుతాయి. దీంతో శరీర కణాలకు శక్తి అందక అలసటగా అనిపిస్తుంది. దయాబెటిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి.

ఒక్కసారి వచ్చిందంటే, జీవితాంతం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు చేయాలి. అయితే జీవన శైలి మార్పులు, చిన్నపాటి ఆహారపు అలవాట్లు పాటిస్తే వ్యాధి సోకే ముప్పు తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, కొన్ని ఇంటి నివారణల ద్వారా కూడా షుగర్ లెవల్స్ కంట్రోల్ చేసుకోవచ్చు. మనం బిర్యానీ, వంటల్లో ఉపయోగించే బిర్యానీ ఆకుతో దయాబెటిస్ కంట్రోల్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అది ఎలాగో ఇక్కడ తెలుసుకుందాం.

బిర్యానీ ఆకులతో ప్రయోజనాలు

?బిర్యానీ ఆకులు వంటలకు రుచి ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బిర్యానీ ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ వినియోగం పెరుగుతుంది. అంతేకాకుండా గ్లూకోజ్ జీవక్రియ మెరగవుతుంది. బిర్యానీ ఆకుల్లో పాలీఫెనాల్ ఉంటుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గుల్ని కంట్రోల్ చేస్తుంది. బిర్యానీ ఆకుల్లో అనేక పోషకాలు ఉన్నాయి. విటమిన్ సి, విటమిన్ ఎ బిర్యానీ ఆకుల్లో ఉన్నాయి.

జీర్ణశక్తి మెరుగుపడుతుంది

బిర్యానీ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరం నుంచి టాక్సిన్స్ తొలగించడంలో సాయపడతాయి. బిర్యానీ ఆకులు కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బిర్యానీ ఆకులలో కనిపించే సేంద్రీయ సమ్మేళనాలు కడుపు నొప్పి తగ్గించడంలో సాయపడతాయి. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ఆకులు జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి

గుండెకు మేలు

బిర్యానీ ఆకుల్లో రూటిన్, కెఫిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రెండు మూలకాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల గుండె ఆరోగ్యం మెరగవుతుంది. దీంతో.. గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

క్యాన్సర్‌జి

బిర్యానీ ఆకుల్లో విటమిన్స్, మినరల్స్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. బిర్యానీ ఆకులు యాంటీ క్యాన్సర్ డ్రగ్‌లా పనిచేస్తుంది. ల్యూకేమియా, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి సమస్యల్ని తగ్గించడంలో సాయపడుతుంది. శరీరంలో ఉండే క్యాన్సర్ కణాల్ని నాశనం చేయడంలో బిర్యానీ ఆకులు హెల్ప్ అవుతాయి.

బిర్యానీ ఆకుల్ని ఎలా వాడాలంటే

బిర్యానీ ఆకుల్ని వంటల్లో వాడుకోవచ్చు. బిర్యానీ ఆకుల పొడిని సూప్, స్మూతీల్లో, వంటల్ల వాడుకోవచ్చు.

బిర్యానీ ఆకుల్ని నీటిలో మరిగించి.. ఉదయాన్నే తాగితే రక్తంలో షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

బిర్యానీ ఆకుల కషాయం కూడా దయాబెటిస్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇందుకోసం బిర్యానీ ఆకులు, లవంగాలు, పసుపు నీటిలో మరిగించాలి. ఆ తర్వాత ఫిల్టర్ చేసి కషాయంలా తాగితే మంచిదంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

బిర్యానీ ఆకుల కషాయం తాగడం వల్ల ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల్ని తట్టుకునే శక్తి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో కాఫీ తాగుతున్నారా



హెల్త్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): మనలో చాలా మందికి ఒక అలవాటు ఉంది. చాలా మంది ఉదయాన్నే లేవగానే టీ లేదా కాఫీ తాగుతుంటారు. బెడ్ కాఫీ లేదా బెడ్ టీ అని గొప్పగా చెప్పుకుని మరీ తాగుతుంటారు. కొంత మంది నిద్ర మత్తు వదులుతుంది, ఎనర్జీ వస్తుందని నిద్ర లేవగానే కాఫీ లేదా టీ తాగుతుంటారు. అయితే, ఖాళీ కడుపుతో కాఫీ లేదా టీ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే పరగడుపున కాఫీ తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం వల్ల శరీరానికి ఎలాంటి హాని జరుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం.

జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాలు

కాఫీ లేదా టీలో టానిన్లు, కెఫిన్ ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఖాళీ కడుపుతో కాఫీ లేదా టీ తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో సమస్యలు తలెత్తుతాయి. గ్యాస్, ఎసిడిటీ, అజీర్తి, కడుపులో మంట వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. అది వ్యాధిగా మారే ముప్పు ఉంది

మూత్రపిండాలపై ఒత్తిడి

కాఫీలో కెఫిన్ ఉంటుంది, ఇది మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం వల్ల కిడ్నీకి హాని కలుగుతుంది. అందుకే ఉదయం టీ తాగినప్పుడల్లా, దానితో బిస్కెట్లు లేదా డ్రై ఫ్రూట్స్ తినండి. అయితే, ఖాళీ కడుపుతో కాఫీ, తాగడం వల్ల కిడ్నీలపై ఎక్కువ ఒత్తిడి కలుగుతుందని గుర్తించుకోండి.

గుండె జబ్బుల ప్రమాదం

ఖాళీ కడుపుతో తాగే కాఫీలో కెఫిన్ ఉంటుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. ఉదయాన్నే కాఫీ లేదా టీ తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించవు. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఖాళీ కడుపుతో కాఫీ లేదా టీ తాగే అలవాటు మానుకోవాలి. ఒకవేళ తాగాలనుకుంటే వైద్యుణ్ని సంప్రదించి సలహా తీసుకోండి.

యూరిక్ యాసిడ్ పెరుగుతుంది..

ఈ రోజుల్లో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. యూరిక్ యాసిడ్ పెరిగితే కీళ్ల నొప్పులు వస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి. ఇందులో ఉండే ప్యూరిన్స్ శరీరంలో విచ్ఛిన్నమై.. యూరిక్ యాసిడ్ స్పటికాలు ఏర్పడతాయి. ఇవి కీళ్లలో పేరుకుపోయి నొప్పులు కలిగిస్తాయి. అందుకే ఉదయాన్నే ఈ అలవాటు ఉంటే మానుకోండి.

కాఫీ బదులు వీటిని ట్రై చేయండి..

కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.

మజ్జిగ తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ బలపడుతుంది

కాఫీకి ప్రత్యామ్నాయంగా గ్రీన్ టీ లేదా అల్లం టీ వంటివి తాగడం అలవాటు చేసుకోండి. వీటిలో శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు ఉంటాయి.

# అండర్ 19 క్రికెట్‌లో ముంబయి బ్యాటర్ ఇరా జాదవ్ విధ్వంసం..



స్పోర్ట్స్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): భారత అండర్-19లో సరికొత్త రికార్డు నమోదైంది. 14 సంవత్సరాల ముంబయి బ్యాట్స్ వుమెన్ ఇరా జాదవ్ మెరుపు ఇన్నింగ్స్‌తో ట్రిపుల్ సెంచరీ సాధించింది. బెంగళూరు వేదికగా ముంబయి-మేఘాలయ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇరా జాదవ్ అద్భుతమైన బ్యాటింగ్‌తో.. బౌలర్లను ఊచకోత కోసింది. యువ సంచలనం కేవలం 157 బంతుల్లో 346 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఇరా 16 సిక్సర్లు, 42 ఫోర్ల సహాయంతో ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. వైట్ బాల్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి భారతీయ మహిళా బ్యాటర్‌గా ఇరా జాదవ్ ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇదే అండర్-19 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన బ్యాట్స్ వుమెన్‌గా దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్లే లీ పేరిట ఉన్నది. 2020లో కీపై అజేయంగా 427 పరుగులు చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల జరిగిన వుమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలం ఇరా జాదవ్ అన్‌సోల్డ్ ప్లేయర్‌గా నిలిచింది.మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో ఇరా జాదవ్‌తో కలిసి కెప్టెర్ హర్లీ గాలాతో కలిసి 79 బంతుల్లో 116 పరుగులు చేసింది. ఇద్దరు కలిసి రెండో వికెట్ 274 పరుగులు చేశాడు. వీరిద్దరి భాగస్వామ్యంలో 71 బంతుల్లో జాదవ్ 149 పరుగులు చేయడం విశేషం. ఆ తర్వాత దీక్షా పవార్‌తో కలిసి 186 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. వీరిద్దరి పార్టనర్‌షిప్‌లో 50 బంతుల్లో 137 పరుగులు చేసింది. మేఘాలయ ముగ్గురు బౌలర్లలో వంద.. అంతకంటే ఎక్కువ పరుగులు ఇవ్వడం విశేషం. ఈ మ్యాచ్‌లో ముంబయి మొత్తం 536 పరుగులు చేసింది. ఆ తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన మేఘాలయ కేవలం 19 పరుగులకే కుప్పకూలింది. మేఘాలయ ఇన్నింగ్స్‌లో ఎవరూ రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ఇందులో అదనంగా వచ్చిన పరుగులే 10 ఉన్నాయి. ఎక్స్‌ట్రాలు మాత్రమే టాప్ స్కోరర్‌గా నిలువడం విశేషం. ముంబయి బౌలర్లలో జియా, యయాతి మూడు వికెట్ల చొప్పున, రితికా, అక్షయ తలో రెండు వికెట్లు తీశారు. ఇక ఇరా జాదవ్ శారదాశ్రమ విద్యామందిర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని. ఇక్కడ దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లితో పాటు అజిత్ అగార్కర్ ఇక్కడే చదువుకున్నారు.

# కొంచెం ఊపిరితీసుకోనివ్వండి..! గంభీర్‌కు అండగా దినేశ కార్తీక్




స్పోర్ట్స్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఇటీవల మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్ పాలైంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో టీమిండియా ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. గౌతమ్ గంభీర్‌కు టీమిండియా మాజీ ఆటగాడు దినేశ్ కార్తీక్ మద్దతు ప్రకటించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జట్టులోని ఆటగాళ్లతో సంతోషంగా ఉన్నాడా? లేదా అనేది కోచ్ అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. గంభీర్ పర్యవేక్షలో టీమిండియా రెండు కీలక టెస్టు సిరీస్‌లను కోల్పోయి.. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ నుంచి వైదొలిగింది.

అయితే, వరుస ఓటములను మరిచిపోయి ముందుకు సాగాలని సూచించాడు. కోచ్‌ను ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోనివ్వాలని సూచించారు. కష్ట సమయాల్లో బాధ్యతలు తీసుకున్నాడని.. కొంచెం సమయం ప్రశాంతంగా ఊపిరి పీల్చుకోనివ్వాలని చెప్పాడు. హెడ్‌కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం విజయవంతంగా ముగిసిందని.. ద్రవిడ్ ప్లేస్‌లోకి రావడం అంత తేలికైన విషయం కాదని కార్తీక్ పేర్కొన్నాడు. గంభీర్ సైతం విజయం సాధించాడని దినేశ్ కార్తీక్ పేర్కొన్నాడు. టీ20 సిరీస్‌లో జట్టు విజయం సాధించిందని గుర్తు చేశాడు. యువ ఆటగాళ్లతో కలిసి పని చేశాడని.. గంభీర్‌కు ఆ సామర్థ్యం ఉందని తాను ఖచ్చితంగా చెప్పగలనని చెప్పాడు.

టెస్టుల్లో కష్టకాలం ఉందని.. ప్రస్తుత ఆటగాళ్లతో సంతోషంగా ఉన్నాడా? లేదా? అనేది కీలకమని.. గంభీర్ ఆటగాళ్లను నిర్ణయాలు తీసుకునేలా ప్రభావితం చేయగలడా? టెస్ట్ జట్టు ఎలా ఉండాలి.. దానికి ఈ ఆటగాళ్లు సరిపోతారా? అన్నదానిపై అతని ఐడియాలజీ ఏంటీ?.. కాకపోతే ముందుకు సాగేందుకు ఉత్తమ మార్గం ఏంటో స్పష్టంగా గుర్తించాలని చెప్పాడు. శనివారం జరిగిన సమావేశంలో బీసీసీఐ ఆస్ట్రేలియా పర్యటనపై సమీక్షించిందని.. ఈ భేటీ రెండుగంటలకుపైగా కొనసాగిందని సమాచారం. ఈ సమావేశంలో కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ హాజరయ్యారు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా పాల్గొన్నారు.

# ఐపీఎల్ 2025 సీజన్‌పై కీలక ప్రకటన చేసిన రాజీవ్ శుక్లా..!

స్పోర్ట్స్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ ) 2025 సీజన్‌పై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కీలక సమాచారం అందించారు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆలస్యంగా ప్రారంభమవుతుందని వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 14న ప్రారంభం కావాల్సి ఉండగా.. ఆలస్యంగా మార్చి 23 నుంచి ప్రారంభవుతుందని, మే 25న ఫైనల్ ఉంటుందని పేర్కొన్నారు. అయితే, ప్లేఆఫ్, ఫైనల్ మ్యాచ్ తేదీలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కొత్త



షెడ్యూల్‌కు సంబంధించిన పనులు త్వరలోనే షురూ కానున్నాయి. బీసీసీఐ ప్రత్యేక సమావేశం జరిగింది. ఇందులో ఐపీఎల్ 18వ ఎడిషన్ ప్రారంభంపై చర్చించారు. లీగ్‌లో మొదటి మ్యాచ్‌ను ఏ జట్లు ఆడతాయనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒకే ఎజెండాతో సమావేశం జరిగిందని.. అది కార్యదర్శి నియామకానికి సంబంధించిందేనన్నారు. ఈ సందర్భంగా ఐపీఎల్ కమిషనర్‌ను సైతం ఏడాది కాలానికి యిమించినట్లు తెలిపారు. దాంతో పాటు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌పై స్పందించారు. లీగ్ వేదికలను నిర్ణయించామని.. త్వరలోనే ప్రకటిస్తామన్నారు.ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కీలక అంశాలపై చర్చించారు. మళ్లీ ఈ నెల 18, 19న సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. భేటీలో ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ప్రదర్శనపై సైతం చర్చించినట్లు తెలుస్తున్నది. అలాగే, ఐపీఎల్ విషయంలోనూ చర్చ జరిగింది. ఈ సందర్భంగా మార్చి 14 నుంచి 23కి మార్చారు. అయితే, ఐపీఎల్ తేదీలను ఎందుకు మార్చారన్న విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుతం షెడ్యూల్‌ను తయారీ చేస్తుండగా.. త్వరలోనే వివరాలను బీసీసీఐ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి ఇప్పటికే మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా వేలం నిర్వహించింది. ఈ వేలంలో టీమిండియా ఆటగాడు రిషబ్ పంత్‌కు రూ.27కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ సొంతంచేసుకుంది.

# భారత్ ప్రపంచకప్ గెలిచి యువరాజ్ సింగ్ మరణించినా గర్వపడేవాడిని

స్పోర్ట్స్ న్యూస్ ,12 జనవరి (క్రాంతిన్యూస్ ): యువరాజ్ సింగ్..! భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్లలో అత్యుత్తమమైన ఆటగాడు. యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ తర్వాత ఆ లోటును ఇప్పటివరకు మరే ఆటగాడు కూడా పూడ్చలేదు. 2011లో భారత్ ప్రపంచకప్ గెలువడంలో యువరాజ్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. ఆ టోర్నీ ఆద్యంతం అద్భుతమైన ప్రదర్శన చేసిన యువరాజ్ సింగ్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాడు. అయితే 2011 ప్రపంచకప్ తర్వాత యువరాజ్‌కు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నట్లు బయటపడింది. అనంతరం యువరాజ్ క్యాన్సర్ నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి



వచ్చినా అంతకుముందు స్థాయి ఆటతీరును కనబర్చలేకపోయాడు. చివరికి 2019లో అతడు అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. అయినా 2007 టీ20 ప్రపంచకప్‌లో, 2011 ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ ప్రదర్శనను క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేరు.

ఈ నేపథ్యంలో యువరాజ్ సింగ్ తండ్రి యోగ్ రాజ్ సింగ్ ఓ ఛానెల్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా ప్రపంచకప్ గెలిచినప్పుడు యువరాజ్ సింగ్ చనిపోయినా తాను గర్వించే వాడినని వ్యాఖ్యానించారు. 'భారత్ ప్రపంచకప్ గెలిచినప్పుడు యువరాజ్ సింగ్ క్యాన్సర్ కారణంగా మరణించినా తాను ఒక తండ్రిగా గర్వించేవాడిని. ఇప్పటికీ నా కొడుకు నాకు గర్వకారణం. ఈ విషయాన్ని నేను యువరాజ్‌కు ఫోన్‌లో కూడా చెప్పా. అతను రక్తం కక్కుతున్నా కూడా దేశం కోసం ఆడాలనే కోరుకున్నా. 'బాధపడొద్దు. నువ్వేం చనిపోవు. దేశం కోసం ఈ ప్రపంచకప్ గెలువాలి' అని 2011 వరల్డ్‌కప్ సందర్భంగా యువరాజ్‌కు చెప్పా' అని యోగ్‌రాజ్ తెలిపారు.

అయితే భారత క్రికెట్ జట్టుకు అత్యుత్తమ ఫినిషర్‌గా యువరాజ్ సింగ్ చెరగని ముద్రవేసినా.. అతడు తన స్థాయికి తగిన ప్రదర్శన చేయలేకపోయాడని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. యువరాజ్ సింగ్ తన తండ్రి మాదిరిగా 10 శాతం పనిచేసినా ఇంకా గొప్ప క్రికెటర్ అయ్యేవాడని వ్యాఖ్యానించాడు.



# సినిమా న్యూస్


# హనుమాన్ ఓ మాయాజాలం..



మూవీ న్యూస్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): తెలుగు ఇండస్ట్రీ నుంచి విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది హనుమాన్ . ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సూపర్ హీరో ఫిల్మ్‌గా విడుదలైన ఈ చిత్రం ఉత్తరాదిన కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది. ఈ మూవీ సక్సెస్‌ఫుల్‌గా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఓ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు ప్రశాంత్ వర్మ.హను-మాన్ అందుకున్న అపారమైన ప్రేమ, అభిమానానికి నేను నిజంగా కృతజ్ఞుడను. మన పురాతన ఇతిహాసాలను ఆధునిక సూపర్ హీరోతో జోడించి చూపించిన విజన్‌ను మనం షేర్ చేసుకున్నప్పటి నుండి నేటి వరకు ఏడాది పూర్తయింది. ఈ మాయాజాలాన్ని సృష్టించడంలో తమ మనస్సును పెట్టిన అద్భుతమైన నిర్మాతలు, తారాగణం, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.హనుమాన్ నాకు హిట్ కంటే ఎక్కువ ఇచ్చింది. అది నాలో ఆశలను రేకెత్తించింది. ఆ అభిరుచి, ఆశీర్వాదాలు అద్భుతాలు జరిగేలా చేసింది. మీ విశ్వాసం, మద్దతుకు ధన్యవాదాలు. మనమంతా కలిసి మనందరినీ ఏకం చేసే, మనకు స్ఫూర్తినిచ్చే కథలను వేడుక చేసుకుందాం అని ట్వీట్ చేశాడు. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.ప్రశాంత్‌శర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూనే హనుమాన్ సీక్వెల్ అప్‌డేట్ ఇవ్వాలని అడుగుతున్నారు. కన్నడ స్టార్ యాక్టర్ రిషబ్ శెట్టి లీడ్ రోల్‌లో వస్తోన్న జైహనుమాన్ షూటింగ్ దశలో ఉండగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# కాలికి గాయంతో రష్మిక.. ఫొటోలు పెట్టిన నేషనల్ క్రష్

మూవీ న్యూస్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవల ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలవగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన కాలి గాయంకి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది ఈ భామ.సరే నాకు నేను నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను. నా పవిత్ర జిమ్ మందిరంలో నేను గాయపడ్డాను. ప్రస్తుతం నేను హోప్ మోడ్ లో ఉన్నాను. కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పడుతుందో తెలీదు. ఆ దేవుడికే తెలియాలి. నేను మళ్లీ తామా, సికిందర్, కుబేర సెట్స్ కి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాను. నేను ఆలస్యం చేస్తున్నందుకు నా దర్శకులకు సారీ. నేను త్వరగా తిరిగి వచ్చి యాక్షన్ చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ లోపు నేను మీకు అవసరమైతే ఒక మూలాన కూర్చొని బన్నీ హాప్ వ్యాయామం చేయడానికి ప్రయత్నిస్తాను అంటూ రష్మిక చెప్పుకొచ్చింది.




# బాలకృష్ణ డాకు మహారాజ్ ప్రీక్వెల్ ప్లాన్..



మూవీ న్యూస్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం డాకు మహారాజ్ . ఎన్‌బీకే 109 గా తెరకెక్కిన ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహించాడు. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీ రోల్స్‌లో నటించారు.బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్, రోనిత్ రాయ్ నెగెటివ్ షేడ్స్‌లో నటించిన ఈ చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. సంక్రాంతి కానుకగా ఫ్యామిలీతోపాటు మాస్ ప్రేక్షకులను మెప్పిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో బాలకృష్ణ టీం ఏర్పాటు చేసిన బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌లో సినిమాకు ప్రీక్వెల్ ఏమైనా ఉండబోతుందా..? అని నిర్మాత సూర్య దేవర నాగవంశీని ఓ రిపోర్టర్ అడిగాడు.ఈ విషయమై మాట్లాడుతూ.. ప్రీక్వెల్‌ను ప్లాన్ చేస్తున్నామన్నాడు నాగవంశీ. సినిమాలో ఓ విగ్రహం తల లేకుండా కనిపిస్తుంది. ఇదే పాయింట్‌ను హీరోగా చేసి డాకు మహారాజ్ ప్రీక్వెల్‌గా సినిమా చేయాలని మేం ప్లాన్ చేస్తున్నామన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ప్రీక్వెల్ బాలకృష్ణతోనే ఉండబోతుందా..? లేదంటే వేరే యాక్టర్ ఎవరైనా కనిపిస్తాడా..? అనేది ఆసక్తికరంగా మారింది.ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చిన నీల్ సతీమణి




మూవీ న్యూస్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. #NTRNeel అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31వ ప్రాజెక్ట్ ఇది పట్టాలెక్కబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలోనే మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ని పంచుకుంది దర్శకుడు ప్రశాంత్ నీల్ సతీమణి లిఖిత రెడ్డి. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోస్తూ.. వైట్ బోర్డు బయటకు వచ్చిందంటే ఆయన స్క్రిప్ట్ వర్క్ పూర్తి స్థాయిలో జరుగుతుందని మాకు తెలుసని అర్థం. ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపింది. దీనికి రేరింగ్‌టురోర్, వర్క్‌ఫ్రమ్‌హోం అనే హ్యాష్‌ట్యాగ్స్‌లను లిఖిత రెడ్డి జత చేసింది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.

# అది నా అదృష్టం

మూవీ న్యూస్,12 జనవరి (క్రాంతిన్యూస్ ): పన్నెండేళ్ల క్రితం విశాల్‌తో వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన 'మదగజరాజ' సినిమా సమస్యలన్నింటినీ దాటుకొని ఇన్నాళ్లకు సంక్రాంతి కానుకగా ఆదివారం(రేపు) విడుదల కానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ విలేకరులతో ముచ్చటించింది. ' 'మదగజరాజ' నా రెండో సినిమా. దర్శకుడు సుందర్.సి సెట్‌లో నాకు నటనలో మెళకువలు నేర్పేవారు. చాలా సరదాగా షూటింగ్ జరిగింది. ఈ సినిమా విషయంలో విశాల్ కూడా చాలా కష్టపడ్డారు.ఈ పాత్రకోసం ఆయన సిక్స్‌ప్యాక్ చేశారు. నిర్మాణంలో ఉన్నప్పుడే ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. కానీ విడుదల నోచుకోలేదు. ఎట్టకేలకు ఇన్నాళ్లకు సినిమా విడుదలవుతున్నందుకు ఆనందంగా ఉంది.' అన్నారు వరలక్ష్మి శరత్‌కుమార్. తన వైవాహిక జీవితం గురించి చెబుతూ 'నికోలయ్ సచ్‌దేవ్ లాంటి వ్యక్తి భర్తగా దొరకడం నా అదృష్టం. ఫ్యామిలీ లైఫ్‌కి తను ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. కుటుంబ సభ్యులతో నాకంటే ఎక్కువ తనే కాంటాక్ట్‌లో ఉంటారు. మా అమ్మానాన్న కూడా అన్ని విషయాలనూ నాతోకంటే తనతోనే ఎక్కువ షేర్ చేసుకుంటారు ' అంటూ చెప్పుకొచ్చింది వరలక్ష్మి.



Printed, Published and owned by -----------------------, Printed at -----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com